# శ్రీభద్రాద్రీశ విజయం

## సనాతన గాథాలహరి-10



కవిశిరోమణి
ఆచార్య రావికంటి వసునందన్

# 1

**నను బ్రోవుమని చెప్పవే ! సీతమ్మతల్లీ! నను బ్రోవుమని చెప్పవే!**

తటాలునలేని ముందడుగువేసింది ఆదిలక్ష్మి. ఆ పద్మాదేవి కరపద్మం పట్టి ఆపాడుశేషతల్పుడు.

సార్ద్ర నయనాలతో వెనుదిరిగి చూసింది ఇందిర

"ఎన్ని దెబ్బలు పడుతున్నాడు బిడ్డ! నేనోర్చులేను."

"ఏం చేస్తాం దేవీ!"

"ఏం చెయ్యలేరు? ఎంత కఠిన హృదయులు మీరు?"

"ఆ హృదయాధి దేవతవు నీవే కదా దేవీ?"

"ఏది ఏమైనా నాకు సాధ్యం కాదు! వెంటనే వెళ్ళి అతని అప్పు తీర్చుస్తాను."

"అష్టైశ్వర్యాలకూ పెన్నిధివినీదు! అప్పెవరు తీర్చినా నీవు తీర్చినట్టే కదా?

కర్మశేషం అనుభవించాలి కదా మరి, అతడైనా నీవూనా?"

'స్వామీ!'

"ఇప్పుడిప్పుడే ఆ దుర్భర శిక్షల కొలిమి మంటలో పుటం ఎక్కుతున్నది మన బంగారం! కలత పడకు. అతని ముఖంలో మొగ్గదొడుగుతున్న ఆ బ్రహ్మతేజం గమనించు!"

"పరబ్రహ్మమీరు! నాకు సాధ్యమా?"

"అందుకే నీవు లోకాలకు చల్లని తల్లివి!"

'స్వామీ!'

"కలవరపడకు మాయ పొరలు పూర్తిగా తొలిగిపోయి, మహోజ్జ్వల మణి దీపమై మనబిడ్డ – ఆ రామదాసు మనకు దక్కే శుభతరుణం సమాసన్నమైంది. ఇదిగో! వెను వెంటనే నేనే బయలుదేరుతున్నాను. ఆదిశేషా!"

'స్వామీ!'

'పద'

'చిత్తం!'

"నేనూ వస్తాను స్వామీ!"

"తల్లివి కదా! అలాగే ! నా హృదయ పద్మాలయవై కొలువు దీరి నువ్వూరా! సలక సంపత్ప్రదాయినే!"

# 2

**సీతమ్మా!**

అన్న పిలుపు చెవిసోకగానే శ్రీరామ భక్తియోగ పారవశ్యం నుండి కొద్దిగా విడివడి, కనులు తెరచి చుట్టూ చూశాడు

**సుందరుడు** చిరంజీవి, శ్రీ ఆంజనేయస్వామి!

గంధమాదన పర్వతం! హనుమంతుని చుట్టూ లెక్క లేనన్ని సుగంధపుటరటిచెట్లు రకరకాల మొగ్గలు కదళీ ఫలాలు. హరిత వర్ణం ప్రకృతి నిండా పరచినట్టుగా లెక్కకు మిక్కిలి అరటి ఆకులు. చట్లని గాలి. వివిధ పక్షుల కిలకిలారావాలు.

జలజలాపారే జలపాతాలు. పరమ ప్రశాంత వాతావరణం. ఎక్కడా ఏ పొడా చిక్కలేదు. మరి సకల లోక పునీత శ్రీసీతామాత పేరు స్మరించిందెవ్వరా అని దివ్యదృష్టి సారించాడు హనుమ.

స్ఫురద్రూపి. ఆజానుబాహుడు. బ్రహ్మ వర్చస్సు ఉట్టిపడే ముఖం. కాని, కాళ్లకూ చేతులకూ ఏనుగులకు వేసే సంకెళ్లు. మెడకుభీకరమైన చక్రాతి గుడిబండ. మేనినిండా కొరడా దెబ్బల వాతలు, బళ్ళాలతో పొడిచిన రంధ్రాల్లోంచి ధారాపాతంగా ప్రవహించే కళ్లు చెదిరే ఎర్రని నెత్తురు, అటు ఆరుగురు, ఇటు ఆరుగురు సంకెళ్లను లాగిపడుతున్న యమకింకరుల వంటి తురుష్క భటులు. ఇనుప ముద్గరాలతో అతని తలబ్రద్దలు కొడుతున్న

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Sri+Bhadradisa+Vijayam

* * *